జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 3 | మార్చి | 2025 | పేజీలు : 4

## వైభవంగా ముగిసిన కరుణగిరి పుణ్యక్షేత్ర

# యాత్ర మహోత్సవాలు

-తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన వేలాదిమంది భక్తులు.
-ఆదివారం కిటకిటలాడిన కరుణగిరి చుట్టుపక్కల ప్రాంతాలు.
-ఖమ్మం బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ ను కంట్రోల్ చేసిన పోలీసులు సిబ్బంది.
-ఉదయం 9 గంటలకు ప్రార్థన యోధులు
ఫాదర్ బెన్నీ ఉపవాస ప్రార్థన, దివ్య సప్రసాద మందస ఆరాధన.ప్రార్థనలు.





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఈనాటి ప్రత్యేక ఆహ్వానితులు కర్నూలు పీఠాధిపతులు బిషప్ శ్రీశ్రీశ్రీ గోరంట్ల జర్నీస్ ఖమ్మం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్, ఖమ్మం పీఠానికి చెందిన పలువురు గురువులు సమిష్టి దివ్య ప్రార్థన బలి పూజ. కొరివి థామస్ ఆధ్వర్యంలో ప్రత్యేక గాయక బృందం ఆధ్వర్యంలో గీతాలు ఆలాపన.

అనంతరం కోలాట పోటీలు ప్రధమ ద్వితీయ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులు అందజేత. 10 , వేలు 5000 వై లు, 3000 అందజేత. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ వివిధ చిత్రపటాలు బైబిల్ సూక్తులు ప్రార్ధనలు కీర్తనలు వేద ప్రధాన నుంచి విరివిగా పాల్గొన్న భక్తులు. భక్తుల ఏర్పాటుకు 32 కమిటీల విశేష కృషి. నూతన వరవడిని సృష్టించిన నూతన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ . సహకరించిన వికార్ జనరల్ శౌరీ , ప్రొక్రాటర్. ఐజక్, డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ రాజు, ఛాన్సర్ జర్నీస్. సిస్టర్లు, ఫాదర్లు , సంగ పెద్దలు, ఉపదేశీయులు వేద అధిపతులు, వివిధ సంస్థల అధిపతులు.ప్రత్యక్ష ప్రసారాన్ని అందజేసిన హైదరాబాద్ దివ్యవాణి , యావే మరియా ఛానల్, సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ,మీడియా, పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు హాజరు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాల నిర్వహణ కమిటీ.





# నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న .జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో..

## అంగరంగ వైభవంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

# దేవతమూర్తుల ప్రతిష్టలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి



మిగతా2లో..

**కారేపల్లి, మార్చి2, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజల సహాయ సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా మండల విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలోశ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టలు జరిగాయి. ఆదివారం ఆశేష భక్త జన సంద్రోహం మధ్య ఈ ప్రతిష్ట వేడుకలను నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించారు

## అంగరంగ వైభవంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

# దేవతమూర్తుల ప్రతిష్టలు

ఈ పూజా కార్యక్రమాలను ప్రముఖ పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో సంస్కృతి సంప్రదాయాలు బద్ధంగా నిర్వహించడం విశేషం. ప్రతిష్టల అనంతరం స్వామి వారికి దేవాలయానికి ముఖ్య అతిథులుగా వచ్చిన వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, మాజీ శాసనసభ తొలి స్పీకర్ శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటాచారి, కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి,పోలోజు రామాచారి,వెగ్గలం నాగ బ్రహ్మాచారి,అనంతారపు వెంకటాచారి,గుండోజు కృష్ణయ్యాచారి,కల్లూరి నాగ చారి,శ్రీనివాసచారి,అనంతోజు లక్ష్మణాచారి,మోడేపల్లి వాసుదేవా



చారి,అబ్బనపురి వెంకటేశ్వర్లు,తాటికొండ వెంకటాచారి,అన్ని రాజకీయ పక్షాల నాయకులు,దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన తుమ్మల

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం , దీనివల్ల చాలామంది పేద ప్రజలకు , విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలి పా రు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాపె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ ,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.



# మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి.

## బోర్డు పోరాటానికి రైతాంగం తరలిరావాలి - సీపీఐ(ఎం)

**కారేపల్లి, మార్చి 2, ప్రజా జ్యోతి :**
మిర్చి పంటకు పురుగు, నల్లి, దోమ సోకి పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గిందని ఈ దశలో ధర పడిపోవటంతో రైతు నిరాశా నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నాడని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) బృందం సింగరేణి మండలంలో మిర్చి పంటలు, కల్లాలను పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చికి ధర లేక రైతు దివాళ పరిస్థితిలో ఉన్నారు, ఆదుకోవల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతేడాది కనీస ధర రూ.25 వేలు ఉండగా నేడు అదే మిర్చి రూ.11 వేలకు పడి పోయిందన్నారు. ధర పడిపోవటంతో రైతు కుటుంబం ఆర్థికంగాదెబ్బతినే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డు



ఏర్పాటు చేయాలని, కనీస ధర రూ.25 వేలకు తగ్గకుండా రైతు నుండిమిర్చిని ప్రభుత్వం రంగ సంస్థల నుండి ప్రభుత్వం కొనుగోలు చేయించాలన్నారు. మిర్చి ధర రూ.25 వేలు ఇవ్వాలని, మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో 3వతేదిన జరుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటిసీతారాములు, జాటోత్ హరికిషన్, కల్తి రామచంద్రు, నునావత్ వస్రాం, భూక్యా లక్ష్మన్, నునావత్ చంద్రు, భూక్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మం త్వరగా కోలుకోవాలి..

తల్లాడ, మార్చి 2 ( ప్రజా జ్యోతి న్యూస్ ):
తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రాహ్మంను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము పరామర్శించారు. బ్రహ్మం గుండెకు బైపాస్ సర్జరీ కావడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తాత మధు,సండ్ర








**కల్లూరు మార్చి 02(ప్రజా జ్యోతి):**
కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.ముందుగా కల్లూరు లోని సీహెచ్ఎన్ఆర్ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన కల్లూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం గోవర్ధన్ మౌనికల కుమార్తె వైష్ణవి ప్రతానా వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,.అదేవిధంగా కప్పల బంధం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టి నాయకులు మోదుగు నాగేశ్వరావు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురికాగా వారి గృహానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన పెద్దలు మందపాటి నాగిరెడ్డి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి లక్కినేని రఘు,మందపాటి మాధవరెడ్డి,నందిగామ ప్రసాద్, సిహెచ్ కిరణ్ కుమార్,గుర్రం పెద్ద శీను,చారుగుండ్ల సందీప్,కొత్త గుండ్ల అప్పారావు,పుచ్చకాయల మాధవరెడ్డి,ప్రతాప్ రెడ్డి,వెంకటరెడ్డి,కర్నాటి శంకర్ రెడ్డి, ఆర్.ఎం.పి చారి,మంచాల బుడ్డయ్య,ఎక్కిరాల అప్పారావు, అశోక్ నాగరాజు,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ స్పీకర్ ను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు.

**కారేపల్లి, మార్చి 2, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ,ఆలయం ప్రారంభోత్సవానికి ఆదివారం తెలంగాణ మాజీ స్పీకర్ ,ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదన్ చారి విచ్చేశారు.వారికి స్వాగతం పలికి,శాలువాతో ఘనంగా టిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె గౌసిద్దీన్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు, డొంకేన రవీందర్, కామేపల్లి టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుచ్చకాయల ఉదయ కిరణ్,గంగరబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

## పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి
## వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పని చేయాలి
## జెవివి ఆవిర్భావ దినోత్సవ సదస్సులో కెఎల్ కాంతారావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావం పెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నాడని అన్నారు. అందుకే మూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెఎల్ కాంతారావు మాట్లాడుతూ పదేళ్లుగా మతోన్మాదశక్తులు మూఢనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటినిపెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మాత్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు.ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తున్నకృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొత్తకార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేదికచేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 1990లో అకడమిక్ కమిటీ ఏర్పడినతర్వాత నిర్వహించిన స్తంభాద్రి బాలమేళా కార్యక్రమం అందరినీ ఆలోచింపచేసిందన్నారు. 1994లో ఢిల్లీలో జరిగిన నేషనల్ బాల మేళాలో జిల్లా నుండిముగ్గురు పాల్గొన్నారని, ఇదొక చారిత్రక కార్యక్రమమని అన్నారు. మన బడికార్యక్రమం ద్వారా బడికి వెళ్లని వారు, బడిని మానేసిన వారికి రాత్రి పూటబడులు నిర్వహించి 400 మంది విద్యార్థులను ఏడో తరగతి కామన్ పరీక్షలు
రాసేలా చేశామన్నారు. సంచారక్ ప్రయోగశాల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో నాలుగన్నరేళ్లుగా నిర్వహించామన్నారు. జూలూరుపాడు మండలంలో సంచార గ్రంథాలయాన్ని రెండేళ్ల పాటు నిర్వహించామన్నారు. ఇంకా అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమంలో జెవివి చురుకుగా పాల్గొందన్నారు. జెవివికార్యక్రమాలు తెలుసుకున్న నాటి గవర్నర్ కృష్ణకాంత్ ఖమ్మం వచ్చినప్పుడునాయకులను పిలిపించుకుని మాట్లాడారని, ఇదెంతో గౌరవాన్ని తెచ్చిందనిఅన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చామన్నారు. దాశరథి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించామని,ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వచ్చిన కవితలతో సంకలనంతీసశామన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దా అనే నినాదంతో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీవపరిణామ సిద్ధాంతంపై సెమినార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం చెకుముకి పత్రికనునిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతనువెలికితీసేందుకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జెవివిపూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంపెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివిమొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్నిప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పొత్తూరి సీతారామారావు,దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈసభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయ్నణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ, సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.


# బల్మూర్ వెంకట్ ను సన్మానించిన అడపా అనిల్ చౌదరి..



**తల్లాడ, మార్చి 2 ( ప్రజా జ్యోతి న్యూస్):**

ఖమ్మం బి టి ఎస్ ట్రైన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభానికి హాజరైన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు కడప అనిల్ చౌదరి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి సత్కరించారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని యువతకు పలు సమస్యలపై వెంకట్ కు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ త్వరలోనే పనులు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు యశస్వి-ప్రకృతిలకు తన ఆశీస్సులు అందజేశారు.ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్య-పల్లవిల కుమారుడు యశస్వి పెళ్లి అనిరుధ్-గాయిత్రిల చిన్న కూతురు ప్రకృతితో ఆదివారం హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, రమేష్,అనుచరుడు వివేక్ పటేల్ లతో కలిసి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు కొమరయ్య-పల్లవి, అనిరుధ్-గాయిత్రి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు కుమారుడు శివ ప్రీతమ్ తదితరులు ఉన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి పూజా సామాగ్రి అందించిన గౌడ సంఘం నాయకులు.

**కారేపల్లి, మార్చి 2, ప్రజా జ్యోతి:**

గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి పూజ సామాన్ల వితరణ. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో నిత్య పూజా కార్యక్రమాల కొరకు పూజ సామాగ్రిని ఆదివారం గౌడ సంఘం సభ్యులు వితరణగా అందించారు. ఆలయంలో పూజకు సంబంధించి దీపారాధన కుందులు, దీపారాధన నైవేద్య దీపం, తాంబూలం ప్రసాదాల గిన్నె, రాగి చెంబు, తీర్థప్రసాదాల గిన్నె, గంట, అగరవత్తుల స్టాండు, శతగోపం పూలు, పండ్లు, పూలదండలతో సహా వితరణగా అందించారు. స్వామివారికి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అందించడం జరిగిందన్నారు. ఈ పూజా సామాగ్రిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కమిటీ సభ్యులకు ప్రదర్శనతో ఊరేగింపుగా వెళ్లి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ మండల అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, గడ్డమీద రామారావు, తోడేటి రమేష్, ఆరెళ్ల రవి, చీమలదారి సత్యం, పాసిని నాగేశ్వరరావు, బోర్ల వెంకన్న,



తాళ్లూరు కోటయ్య, తాళ్లూరు సతీష్, నవీన్, సుబ్బయ్య, పానుగంటి ఉపేందర్, శారద, అచ్చమ్మ, గాదే సుబ్బయ్య, తాళ్లూరి సతీష్, సూరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఉప రాష్ట్రపతికి స్వాగతం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు.సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని డాక్టర్ సుధేష్ ధనఖర్ తో కలిసి ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ , ప్రముఖ వైద్యులు శీలం పాపారావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు . రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో దడల రఘు , చింతల వెంకన్న , అందెల సాయి , పత్తికొండ శ్రీను , ఆవుల ఉపేందర్ , మంగ , చైతన్య , సాయి , ధనలక్ష్మి , రఘుపతీ , సైదన్న రావు , ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## తప్పుడు డాక్యుమెంట్లు, డబుల్ రిజిస్ట్రేషన్లతో మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు

### ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
భూములు లేకపోయినా తప్పుడు రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా రుణాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.ఇటీవల నగరంలో భూమి క్రయవిక్రయాలు తగ్గడంతో అక్రమార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములకు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. తప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్లకు రుణాలు ఇప్పిస్తూ... రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న మధుర నగర్ ప్రాంతానికి చెందిన షేక్.బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడు కు చెందిన కొత్తపల్లి వేంకటేశ్వర్లు తిప్పర్తి అశోక్ కుమార్ (%=×% రెవెన్యూ )పై కేసు నమోదు చేసి వీరి వద్ద నుంచి మరిన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. కొత్త రకం దందా వ్యవహారంలో మరింత లోతుగా విచారణ సాగుతుందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## గాదె సత్యం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి మార్చి2 ప్రజా జ్యోతి.**
పట్టణంలోని ప్రముఖ రాజకీయ వేత్త, అందరికీ సుపరిచితమైన వ్యక్తి గాదె సత్యనారాయణ శనివారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన మృతి సత్తుపల్లి కి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అందరితో కలిసిమెలిసి ఉండే రాజకీయ నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని,సంతాపం వ్యక్తం చేసినారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,వెల్ది జగన్మోహన్రావు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## స్వామివారి విగ్రహానికి పూజలు చేసిన ఎంఎల్ఏ మట్టా.

**సత్తుపల్లి మార్చి2 ప్రజా జ్యోతి.**
పట్టణంలోని జవహర్ నగర్ లో ఏర్పాటు చేసిన యాగశాలలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకాపురి కాలనీలో ప్రతిష్టించబోయే శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహానికి,ధ్వజస్తంభానికి, గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయం ప్రతిష్ట అందరికీ ఎంతో శుభమని, ఆలయ నిర్మాణానికి కష్టపడే ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండి,అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# రమణ గుట్ట లో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం

- భూ కబ్జాను నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం
-జిల్లా మంత్రులను బదనం చెసేందుకు తప్పుడు ప్రచారం
-దొంగే దొంగ అన్నట్లు, మతి భ్రమించి మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు
-రమణగుట్టలో భూ కబ్జా పై ఆధారాలతో చర్చకు సిద్ధం
-దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్
-విలేఖరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలను కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్రంగా ఖండించారు. ఇటీవల రమణ గుట్టలో భూకబ్జా జరిగిందని బి ఆర్ ఎస్ నేతలు చేస్తున్నా ఆరోపణ పై కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా తీవ్ర స్థాయిలో ప్రతీ స్పందించారు.కొద్దీ మంది అరాచక శక్తులు తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే దమ్ముంటే, తాము
ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవుతామని సవాల్ విసిరారు.జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేత చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. ఆరోపణలు చేసే వ్యక్తీ ఖమ్మం లో భూ కబ్జా, అక్రమలు తారా స్థాయిలో జరిగాయనే విషయం సమాజానికి తెలుసన్నారు.నిరుపేద ప్రజలను బెదిరిస్తూ,భయభ్రాంతులకు గురిచేసి అధికార దుర్వినియోగానికి పాల్పడితే కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు ఎలా మరచి పోతారాని హేళన చేశారు. బి ఆర్ ఎస్ హాయం లో నగర అధ్యక్షులు చేసిన అక్రమాల చిట్టా తో బహిరంగ చర్చకు ఆధారాలతో సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పై తమపై తప్పుడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హితవు పలికారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ, కోదాడ శాఖ లను అభినందించారు . ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య



, ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య , సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ కరాటేలో అడుగుపెట్టి 50ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ కప్ 2025 పేరుతో ఆదివారం రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి.ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్, గణేష్,సంపత్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్ర, ప్రకాష్,సుమన్ లను గజమాల,శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలను అందజేశారు.కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన, విజేతలైన వారికి ఎంపీ వద్దిరాజు,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు బహుమతులు ప్రదానం చేశారు.